

# కులపతి ప్రవచన సుధ

# వినాయక చవితి

(దుందుభి సంవత్సర భాద్రపద శుద్ధ చవితి (22-9-1982) సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు అక్కయ్యపాలెంలో కులపతి నివాసంలో 'వినాయక చవితి' సందర్భంగా కులపతిచేసిన సంకేత వివరణ.)

"పరోక్ష ప్రియా వైదేవా:" అని వేదం, దేవతలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం సాధ్యంకాదు. వాయువు శ్వాసగా, అగ్ని మంటగా సంకేతం ద్వారా అనుమేయమాన మగుటయే కాని, ఇంద్రియాల ద్వారా గోచరించవు. దేవతల కార్యకర్మల ఫలితంగానే శరీరం, మనసు, బుద్ధి వర్తిస్తున్నవి. అట్టి భాగములు దేవతల గూర్చి తెలుపజాలవు. Part cannot explain the whole. రామకృష్ణులు అవతారాలుగా వర్తించారు. అణువుల పరమాణువుల సమూహమే భూమి, ఆకారం. గణపతిని పదురకములైన Approach లతో తెలుసుకొనవచ్చును.

1. ఓంకారము గణపతి ఆకారంగా ఉత్ప్రేక్షించారు. అందలి పైభాగము Upper Loab గణపతిగల కారణమయమైన లోకం కాగా క్రింది భాగము Lower Loab కార్యలోకములైన పృథి వ్యాపస్తేజోవాయురాకాశములు, మనస్సు, బుద్ధి, అహంకారము, పొట్ట, ప్రక్కనగల కొమ్ము కాలస్వరూపమైన తొండం సత్యతత్త్వాన్ని తెలుపుతుంది. చంద్రవంకవంటి భాగం అనునాసిక స్వరూపం. ఆయన ఏకదంతుడు. పైన ఉన్న చుక్క మాట్లాడటానికి ముందు సంకల్పం కన్న ముందు కల బిందువు. చిత్, విమర్శ ప్రకాశ బిందువులు నేత్రాలుకాగా ఈ చుక్క ఒక ప్రక్కనుండి చూస్తుంటే కనపడే కన్నును సూచిస్తుంది.

2. సృష్టి దేవగణముల కధిపతి. Creators of Matter, Force, Consciousness 3x11=33 కోట్లు Angles - 33కోట్లు దేవతలకు అధిపతి.

3. ఆకాశం నుండి కంఠం నుండి వెలువడుతున్న సరస్వతి, బ్రహ్మ, బృహస్పతి, బ్రహ్మణస్పతి, గణపతి, బుద్ధులను ప్రేరేపించే గాయత్రి. సరస్వతీ మంత్రములకు అధిదేవతలై విద్యా దేవతలుగా కీర్తింపబడ్డారు.

4. పుట్టించేది, స్వీకరించేదీ, మాట్లాడేది, వినేది ఈ వ్యాప్తి స్వరూపమైన వేదవిద్యకు కావలసినంత పెద్ద చెవులు ఏనుగు చెవులు.

5. ఉద్గీథ విద్య సుదీర్ఘంగా ఉచ్చరించడానికి, దీర్ఘ ధ్వనికి సంకేతం తొండం.

6. ఈ భాద్రపద మాసంలో నెలపొడువు జరిగే తారకాగణం హస్త. 3 తారకాగణాలలో మధ్యన ఏనుగు తల తొండం సాగుతున్నట్లు ఆకాశంలో గమనించవచ్చు. హస్తా నక్షత్రంలో ఉదయించిన ఏకదంతం వంటి చవితి వినాయకుని చవితి.

7. ఋషుల రోజులు మంచిది చెడ్డది ఎరుగని రోజులు, సంవత్సరంటల 3 సార్లు గురుకులాలలో విద్యారంభం వసంత, శరత్, శిశిరములలో జరిగేది. చైత్రశుద్ధ చవితి, భాద్రపద శుద్ధ చవితి విద్యారంభ దినాలుగా ఉండేవి. గ్రహగోళ తారకాదుల ప్రకారం క్రమబద్ధంగా శుక్ల, కృష్ణ అష్టములు, పూర్ణిమ, అమావాస్య శలవులుగా ఉండేవి.

వాగ్గణములకు, కంఠము నందలి నాదములకు అధిపతి అయిన వినాయకుని చేతిలో వ్రీహిచక్రం పంట పండించని వానికి పుస్తకం పనికిరాదని సూచిస్తుంది. వ్యవసాయ ప్రారంభం కూడా భాద్రపద శుద్ధ చవితి నుండే.

అనిందృుడనే మూషకం కామక్రక్షధాదుల రూపంలో అడుగునుండి కొట్టేసి, మోసంచేసే ప్రవృత్తిని తెలుపుతుంది.

వినాయకుడిని నలుగు పిండితో బొమ్మగా చేసి ప్రాణప్రతిష్ఠచేసి కాపలా ఉంచగా పరమేశ్వరుడు అతని తల తీసేసినది తెలియకకాదు. తెలివి భగవంతుడు. అమ్మవారు బాధపడగా వినాయకుడికి ప్రాణం పోయటానికి ఇంకొకరి తల తీయటం అన్యాయమూ, ప్రకృతి విరుద్ధము కాదా? అందుకే ఉత్తరంవైపు తల పెట్టుకొని పడుకున్న దౌర్భాగ్యుడి తల తెమ్మన్నారుట.

ఆకాశంలో ధ్రువతారకింద సప్తర్షులు విష్ణుపాదము, వియద్గంద వీటిని దర్శిస్తే మనిషి అటునుండి ఇటు, తాబేలు అటు నుండి ఇటు, ఏనుగు అటు నుండి ఇటు పడుకున్నట్లు కనిపిస్తుంది. ఆ ఏనుగు గజాసురుడుగా చెప్పబడింది. తెలియటానికి కూడా అవకాశం లేని అజ్ఞానానికి సంకేతంకాగా మహిషాసురుడు పెద్ద, చిన్న లేక, ఎవరు చెప్పినదీ ప్రమాణం కాదు, స్వతః ప్రమాణం అనే పొగరు, మదానికి సంకేతం.

గజాసురుడు ఏ ఆయుధంతోనూ మరణించకుండునట్లు వరంపొంది లోక కంటకుడుగా ఉంటే అదివరకు ఆయుధం కాని దంతాన్ని విసిరితే శరీరం విడిచాడు.

ఇలా గణపతి గెలిచాక ఉత్సవం - కుడుములతో పొట్ట నిండటం అందరూ ఉచ్చరించిన ప్రణవనాదాల నుండి గోళాకారంగా నిండి ఉండటం. చంద్రుడు నవ్వగా పొట్టపగిలి కుడుములు దొర్లడం - మనస్సు సంకల్పం ప్రేరేపించే సరికి అనాహత శబ్దం చిల్లుపడి, ఉత్తర ప్రత్యుత్తరాలు Audible effect background కి Base sound అహతమైన శబ్దంగా రావడం అకారాది క్షకారాంతం అక్షరాలు వెలువడడం.

వెన్నెముకలో మూలాధారం నుండి సహస్రారం వరకు దీర్ఘము, హ్రస్వము అనే రూపాలలో కాలస్వరూపమైన సర్పం జీవులలో వసించి ఉండే స్వరూపమే వాసుకి.

మనస్సుకి తోచినట్లు పనిచేసినవారు నిందల పాలవుతారు. ఇదే భాద్రపద శుద్ధచవితి చంద్రుని చూచినవారు నీలాపనిందల పాలవడం. ప్రాణశక్తి అయిన అమ్మవారు ఉద్బుద్ధిచేసిన మనసుతోకాక మనకు తోచినట్లు ఎవరో ఒకరు మాత్రమే "మనుష్యాణాం సహస్రేషు కశ్చిత్యతతి సిద్ధయే" అని ప్రవర్తిస్తారు. మనస్సును ఉపయోగించడం చేతకాక మనస్సు నశించాలి, మనస్సుండ కూడదు అనుకోవడం సరికాదు. మనస్సు అంశగా ఉండాలి. దేవతలు అమ్మవారిని ప్రార్థించగా వినాయక చవితినాడు ఈ కథ చెప్పుకొని అక్షతలు వేసుకొమ్మన్నదట. ఒకరి నొకరు చూచి రాగద్వేషాలుంటే నిందలుంటాయి. మనస్సు నుపయోగించే విద్యను పెద్దల నుండి తెలుసుకొని, "యోగం యోగవిదాం" అయిన యోగవిద్యా ప్రదాయకులుగా గణపతి, దక్షిణామూర్తి, హయగ్రీవుడు, దత్తాత్రేయుడు, వీరిని దర్శించటమే పెద్దలచే ఆశీర్వాద రూపమైన అక్షతలు వేయించుకొనటం.

మొక్కపోని బియ్యపు గింజలు అక్షతములు - క్షతముకాని (గోటితో గిల్లని) పుష్పములను అక్షతములు అనేవారు. దేవుని పూజకు క్రిందపడనవి పనికివస్తాయో అనే Complex కాక, గోటితో గిల్లక రాలిపడిన వాటితో పూజించే వారు, చెట్టునుండి రాలిన ఆకులుతిని, ఏటి నీరు తాగేవారు. ఋషులు. మనవలన అపకారం జరిగితే కాని పూజ కాదనుకోవడం రాక్షసత్వం.

ఫినాయిలుతో కడిగి సున్నంతో ముగ్గువేసి సూక్ష్మ జీవులను నశింపజేయటం కాదు. చీమలు తినటానికి వీలుగా పిండిముగ్గు దేవుడి పూజ ఈ ఇంట ఉన్నదనడానికి సంకేతం ఉండేది.

భాగవతం దశమ స్కంధంలో శమంతకోపాఖ్యానం పద్యాలు చదివి వివరిస్తూ- "సత్రాజిత్తు వంటి లౌక్యులు దేవుడిమీద కన్న వాడినుండి వచ్చేవాటిమీద దృష్టితో మైత్రిని తప్ప పరమార్థం కొనలేరు." 8 బారువుల బంగారం ఇవ్వడం అంటే సూర్యరశ్మి 8 ఝాములలో బంగారం పండిస్తుంది. కృష్ణుడు ప్రభువుదగ్గర ఉండవలసినది అక్కడ ఉంటే దేశానికి క్షేమంకనుక శమంతకమణిని ఉగ్రసేనుని కిమ్మన్నాడు. Intellect మీద బ్రతికే Political mind కి Power తప్ప, భయం తప్ప, Happiness ఉండదు. వ్యక్తిలోంచి కాంతివచ్చి పదిమందికీ ఉపయోగపడటం మణి.

గుఱ్ఱపు జాడలు, సింహపు జాడలు, జాంబవంతుని జాడలు అన్వేషిస్తూ కృష్ణుడు వెళ్ళడం ఆకాశంలో గ్రహతారకల జాడలు, యుగయుగా లెక్కలు. అందరూ గుహదగ్గర ఆగిపోతే, చీకటిలో ముందే ముందో తెలియకపోయినా అడుగు పెట్టేవాడొకడే ఉంటాడు. క్రిమినల్ మీద లీగల్‌గా ప్రోసీడ్ అయితే ధర్మసంస్థాపకుడు కాలేడు. న్యాయం ఉన్నచోట తనదికానిది ఉంటే ఎవరి అనుజ్ఞకూ ఎదురు చూడకుండా తీసుకొచ్చేస్తాడు.

కృష్ణుడు జాంబవంతుడు 28 అహోరాత్రాలు పోరాడేరు. ఇతరుల స్థలాలను ఆక్రమించడానికి Annexment bombardment కోసం చేసిన యుద్ధం కాదు. నిందవేసిన వాణ్ణి తిట్టడం కాదు. The one light that comes పురాణ పురుషుడు మానవధర్మం, నాగరికత స్థాపించడం కోసం జరిగిన యుద్ధంలో ఆనాటి రాముడే కృష్ణుడని ఒళ్ళు హూనమయ్యేక "నా ప్రాణ ప్రతాప ధైర్యములు నీవ" అని తెలుస్తుంది. చంద్రుడు ఒకసారి తిరిగి రావడానికి 2 రోజులు పడుతుంది. సప్తర్షి మండలం తిరిగి రావడానికి 28 వందల సంవత్సరాలు, ధ్రువపదం తిరిగి రావడానికి 28 వేల సంవత్సరాలు, వియద్గంద తిరిగి రావడానికి 28 లక్షల సంవత్సరాలు పడుతుంది.

తాను పెంచిన జాంబవతి అనేకన్యను నిమిత్త మాత్రంగా ఇవ్వగలగడం Priveilege. కృష్ణుని రాకకోసం కులదైవం కాత్యాయనీ దేవికి పూజలు చేయడం వినాయకచవితి తర్వాత వచ్చే దుర్గాపూజలు. మణిని సభలో అందరి ఎదుట తిరిగి ఇచ్చిన కృష్ణునికి బలవద్విరోధమునకు వెరచి సత్యభామనిచ్చి వెళ్ళి చేస్తాడు. సత్రాజిత్తుకు సమర్పణ లేదు. తనకు తనైనా ఒంటిగానైనా True గా confess చేస్తే రక్షిస్తాడు. మనం ఒకరిమీద నిందలువేసే బుద్ధిపోతే నిందలు రావడం పోతుంది.